# Institute for Research on Andhra Pradesh (IRAP)

https://irap.org.in/

నిర్వహిస్తున్న వెబినారుకు ఆహ్వానం

## ఆంధ్రప్రదేశ్ లో మహిళల భూమి హక్కులు: వర్ధమాన సవాళ్లు, భవిష్యత్తు

## Dr. S. సీతాలక్ష్మి (ఉష)

స్వచ్ఛంధ పరిశోధకురాలు మరియు సభ్యులు, మహిళా రైతుల హక్కుల వేదిక **(MAKAAM)**

ఉషాగారు గత 25 సంవత్సరాలుగా స్వచ్ఛంధ పరిశోధకురాలు మరియు సామజిక కార్యకర్తగా పలు స్వచ్ఛంద మరియు ప్రభుత్వ సంస్థలతో (ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ) వివిధ హోదాలలో క్రియాశీలంగా పనిచేసారు. గత 15 సంవత్సరాలుగా వీరు ప్రధానంగా భూవివాదాలు, అటవీభూముల పరిరక్షణ, బలవంతపు విస్తాపన, భూసేకరణకు వ్యతిరేకంగా, పునరావాస హక్కులు, వనరులపై స్థానిక ప్రజల హక్కులు మరీముఖ్యంగా, మహిళల యొక్క భూహక్కుల గురించి చాలా చురుకుగా పనిచేస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర పనులకు ఉపయోగించడం లాంటి అంశాలపైన కూడా పనిచేస్తున్నారు. ప్రస్తుతం, ఆమె MAKAAM (మహిళా రైతుల హక్కుల వేదిక) అనే ఒక జాతీయ వేదికతో కలిసి పనిచేస్తున్నారు. ఈ వేదిక 24 రాష్ట్రాలలో విస్తరించి కీలకమైన మహిళా రైతుల హక్కుల కోసం పనిచేస్తుంది. ముఖ్యంగా మహిళలకు రైతులుగా గుర్తింపు, భూమి, నీరు, అటవీ లాంటి సహజ వనరులపైనా వారికి హక్కులను కల్పించడం, ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, బడ్జెట్ లలో వారి వాటా కోసం పనిచేస్తున్నారు.

**Lecture Abstract:**


**ఆంధ్రప్రదేశ్ లో** వ్యవసాయరంగంలో మహిళలు వ్యవసాయదారులుగా లేక వ్యవసాయకూలీలుగా చాల కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే వారికి భూమిపైన యాజమాన్యపు హక్కు మాత్రం నామమాత్రంగానే ఉంది. అందులోమరీ ముఖ్యంగా సామాజికంగా-ఆర్థికంగా వెనుకబడిన కులాల లోని మహిళల భూ హక్కుల పరిస్థితి దారుణం. కానీ వీరే వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల యాజమాన్యపు హక్కుల గురుంచి చాలా నూతన విధానాలను తీసుకు వచ్చింది. అయితే ఈ విధానాలు ఎంతవరకు ఉపయోగపడ్డాయి, ఎంతమంది మహిళలకు, ఏ మేరకు భూమి అందుబాటులోకి వచ్చిందనే కీలక సమాచారము ప్రభుత్వం దగ్గర లేదు. ఈ వెబినార్ యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు సంబంధించిన భూపరమైన సవాళ్లు, ప్రశ్నలు, వారి భూహక్కులు, యాజమాన్యపు హక్కుల గురుంచి చర్చించడం జరుగుతుంది. ఈ అంశాలను గత రెండు మూడు దశాబ్దాలుగా సరళీకృత ఆర్థిక విధానాలు, రైతు ఆత్మహత్యలు, స్వయం సహాయక బృందాలు చేపట్టే అభివృద్ధిపనులు లాంటి విస్తృతమైన అంశాల దృక్కోణం నుంచి చూడడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వం చేపట్టుతున్న అభివృద్ధి (ప్రైవేట్-కార్పొరేట్) పనులు మరియు భవిష్యత్తులో భూసంస్కరణలపైనా ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే అంశాలపైనా చర్చించడం జరుగుతుంది.


**అధ్యక్షులు: Prof సి.రామచంద్రయ్య , సోషల్ సైంటిస్ట్.**

Date: 26March, (Saturday) 2022. Time: 5p.m-6:30 p.m.

Weblink:https://us04web.zoom.us/j/73019549554?pwd=6y8xfPTFn5iaukfI7NyGcMdCCjiB3_.1

Meeting ID: 730 1954 9554
Passcode: Hs6XhH